ముంబయిలో 'వార్ 2' సన్నాహాలు

8 లో..

తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 22 సంచిక : 300 | సోమవారం అక్టోబర్ 07 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

ఇదండీ..కబురు..



# వందేళ్ల అనుభవం ఒకవైపు..

## పదేళ్ల దుర్మార్గం మరోవైపు : సీఎం రేవంత్‌రెడ్డి

**కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 6**

గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని సంవత్సరాల కొద్దీ సాగదీసిందని, నోటిఫికేషన్ల దశలోనే కొన్నేళ్ల పాటు ఉంచారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 1,635 మందికి నియామక పత్రాలు అందజేశారు. వివిధశాఖల్లో ఉద్యోగాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "ఇంజనీర్ల కృషి గొప్పతనం ఈ సమాజానికి చాలా అవసరం. 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్స్ మీ చేతుల మీదుగా నిర్మాణం కాబోతున్నాయి. ఎయిర్‌పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ నిర్మాణం కాబోతున్నాయి. 55 కి.మీ మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలబెడతాం.మార్పు రావాలి, కాంగ్రెస్ గెలవాలన్న ఆలోచనతో ఆనాడు నేను చేపట్టిన 'విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్'కు మీరంతా మద్దతిచ్చారు. కేసీఆర్, ఆయన కుటుంబంలోని వారి ఉద్యోగాలు పోతేనే పేదలకు ఉద్యోగాలు వస్తాయని ఆనాడు చెప్పాను. నేను చెప్పినట్టే కేసీఆర్ ఉద్యోగం పోయింది.. ఇప్పుడు పేదలకు ఉద్యోగాలు వస్తున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి నియామకాలు జరగక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, లక్షలాది మంది నిరుద్యోగ యువకులు నిరాశచెందారు. మా మంత్రి వర్గం ఆలోచన చేసి సంవత్సరాల కొద్దీ వాయిదా పడుతున్న ప్రభుత్వ ఉద్యోగాలకు పరిష్కారం చూపించింది. 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చి వారి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసే విధంగా చేశాం. ఈనెల 9న సాయంత్రం 4గంటలకు ఎల్బీస్టేడియంలో 11,063 టీచర్ల ఉద్యోగ నియామక పత్రాలు అందించబోతున్నాం.



### వందేళ్ల అనుభవం ఒకవైపు ఉంటే.. పదేళ్ల

దుర్మార్గం ఒకవైపు ఉంది. విశ్వాసంతో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అందరం నిలబెట్టుకుందాం. తెలంగాణ ఉద్యమం అనే ముసుగు వల్ల కేసీఆర్ ఎన్నో ఏళ్లు గౌరవం పొందారు. మొన్నటి వరకు ఆయన పొందిన గౌరవం తెలంగాణ ఉద్యమం ఘనతే తప్ప ఆయన గొప్పతనం కాదు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**మురికి కూపమైన మూసీని ప్రక్షాళన చేస్తాం**

"నదుల పేర్లను ఎంతోమంది తమ పిల్లలకు పెట్టారు. చాలా మందికి గంగ, యమున, కావేరి పేర్లు ఉంటాయి. మూసీ పేరును ఏ తండ్రి అయినా తమ కుమార్తెకు పెట్టుకున్నారా? మూసీ అంటే మురికి కూపమనే పేరు స్థిరపడింది. ప్రజలు నిరాశ్రయులు అవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా? మల్లన్నసాగర్, కొండపోచమ్మ, గంధమల్లు రిజర్వాయర్ల నిర్మాణం వల్ల ఎవరి భూములూ పోలేదా? మల్లన్నసాగర్ పేరుతో రైతులను బలవంతంగా ఖాళీ చేయించారు. మూసీ నిర్వాసితులకు మంచి స్థలంలో ఆశ్రయం కల్పిస్తాం. మూసీ పరివాహక ప్రజలు దశాబ్దాలుగా మురికిలోనే ఉండాలా? నిర్వాసితులను ఎలా ఆదుకోవాలో సలహాలు ఇవ్వండి. భారాస పార్టీ నిధులు రూ.1500 కోట్లు దాటాయి. 2014కు ముందు భారాస ఖాతాలో ఉన్నదెంత.. ఇప్పుడెంత? పదేళ్లలో భారాస ఖాతాలోకి రూ.వందల కోట్లు ఎలా వచ్చాయి?" అని సీఎం ప్రశ్నించారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

**కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 6**



రాష్ట్రంలో చాలా రెసిడెన్షియల్ స్కూళ్లకు సొంత భవనాలు లేవని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయించామని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, కాంప్లెక్స్‌ల అంశంపై ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రులు మీడియాకు వివరాలు వెల్లడించారు. "ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మించాలని నిర్ణయించాం. వీటిని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతాం. ఇవి దేశానికే ఆదర్శంగా ఉంటాయి. దసరా కంటే ముందే నిర్మాణానికి భూమి పూజ చేస్తాం. గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు భారీగా నిధులు కేటాయిస్తున్నాం. త్వరగా నిర్మాణ పనులు పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో వసతులు సరిగా లేవు. రాష్ట్రవ్యాప్తంగా 1,023 స్కూళ్లు ఉండగా.. వాటిలో ప్రస్తుతం 600కు పైగా సొంతభవనాలు లేవు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ఈ ఏడాది రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తాం"అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

# సీజన్‌లో భలే చాన్స్..

## సికింద్రాబాద్ టు గోవా రైలు సర్వీస్ షురూ

**కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 6**

సిటీ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి గోవా వెళ్లాలనుకునే వారి సౌలభ్యం కోసం మరో రైలును ప్రారంభించింది రైల్వేశాఖ. ప్రస్తుతం సికింద్రాబాద్-వాస్కోడగామా మధ్య రెగ్యులర్ సర్వీసుకు (17603) తీవ్ర డిమాండ్ ఉండటంతో.. మరో ట్రైన్‌ను అందుబాటులోకి తెచ్చింది. సికింద్రాబాద్ నుంచి నేరుగా గోవాకు వెళ్లేలా సికింద్రాబాద్ -వాస్కోడిగామా రైలును.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.



2 లో

## సైబర్ నేరాలకు పాల్పడుతున్న కీలక నిందితుల అరెస్టు.. రూ.1.61 కోట్ల నగదు సీజ్

**కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 6**



సైబర్ నేరాలకు పాల్పడుతున్న కీలక నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్‌లో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఆపరేషన్ చేపట్టారు. ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. 18 మంది సైబర్ నేరగాళ్లను ఆరెస్టు చేశారు. వీరిపై రాష్ట్రంలో 45కుపైగా కేసులు ఉండగా.. దేశవ్యాప్తంగా 319 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి రూ.5 లక్షల నగదు, 26 సెల్‌ఫోన్లు, 16 ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నారు.దేశవ్యాప్తంగా సెక్స్ టార్షన్, కొరియర్, పెట్టుబడి పేరుతో వీరు మోసాలకు పాల్పడ్డారని పోలీసులు వెల్లడించారు. నిందితుల బ్యాంకు ఖాతాల్లోని రూ.1.61 కోట్ల నగదును సీజ్ చేశారు. తెలంగాణలో నమోదైన కేసుల్లో.. బాధితుల నుంచి ఈ కేటుగాళ్లు రూ.6.94 కోట్లు కాజేసినట్లు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ మోసాలపై చర్చించండి..

## యువతకు హరీశ్‌రావు పిలుపు..



2 లో

గతేడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మి తమ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత ఒక్కసారి ఆలోచించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గ్యారెంటీలు అమలు చేయలేకపోగా, మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదన్నారు. రుణమాఫీ పూర్తి చేయలేదని.. రైతు బంధును నిలిపివేశారని.. రైతు భరోసా దిక్కులేకుండా పోయింది, బోనస్‌ను బోగస్ చేశారని ఆరోపించారు.



2 లో

# మావోయిస్టు ముక్త్ భారత్‌కు డెడ్‌లైన్ ఫిక్స్!

## సీఎంలతో అమిత్ షా దిశానిర్దేశం..

### హాజరు కానున్న చంద్రబాబు, రేవంత్

**కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 6**

వరుస ఎన్‌కౌంటర్లతో డైలీ హెడ్‌లైన్స్. మావోయిస్టులకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు డెడ్ లైన్స్. అదే ఆపరేషన్ కగార్. టార్గెట్..! మావోయిస్టు ముక్త్ భారత్. డెడ్‌లైన్ 2026. లాస్ట్ ఇయర్.. ఇదే టాపిక్ మీద కేంద్ర హోం మంత్రి అన్ని రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. కేలండర్‌లో వన్ ఇయర్ తిరిగేసరికి డజన్ల సంఖ్యలో ఎన్‌కౌంటర్లు జరిగాయి. ముఖ్యంగా దండకారణ్యంలో మావోయిస్టులకు పెట్టని కోటగా ఉన్న అబూజ్‌మఢ్ లోకి చొరబడి మరీ నక్సల్స్‌ని లేపేస్తున్నాయి భద్రతా దళాలు. ఇక సోమవారం(అక్టోబర్ 7) మళ్లీ ఢిల్లీలో హోం మంత్రి అమిత్ షా నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మీటింగ్ జరగనుంది. ఈసారి మావోయిస్టుల మీదకు ఏ వ్యూహంతో దూసుకెళ్లనుంది కేంద్రం అన్నదీ హాట్ టాపిక్‌గా మారింది.

## జానీమాస్టర్‌కు జాతీయ పురస్కారం తాత్కాలిక నిలిపివేత

**కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 6**



02

## భారీగా పెరుగుతున్న టమాట ధరలు..

# సెంచరీ కొట్టిన టమాట

**కబురు న్యూస్, వరంగల్ అక్టోబర్ 6**



వరంగల్ వెజిటెబుల్ మార్కెట్లో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. గత 15 రోజులుగా కూరగాయల ధరలు రెండింతలు అయ్యాయి. టమాట ధర ఏకంగా సెంచరీని దాటింది. హోల్ సెల్ మార్కెట్ లో 80 రూపాయలు పలుకుతుండగా.. రిటైల్ మార్కెట్ లో ఏకంగా వందరూపాయలకు చేరింది. పెరుగుతున్న టమోటా ధరతో వినియోగదారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో కూరగాయల పంటలు దెబ్బతినటంతో ...రేట్లు భారీగా పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. టమాట ట్రాన్స్ పోర్ట్ దెబ్బతినడం వల్ల రేట్లు పెరుగుతున్నాయని వ్యాపారులు చెప్తున్నారు. వర్షాల కారణంగా దిగుమతి తగ్గిందని రైతులు అంటున్నారు.

## ట్రాక్టర్ బ్రాండ్ ఉత్పత్తులు రైతులకు ఎంతో మేలు చేస్తాయి.. కంపెనీ ప్రతినిధులు



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 6

బాన్సువాడ మండలంలోని కొనాపూర్ గ్రామంలో ట్రాక్టర్ బ్రాండ్ కంపెనీ ( ఇన్సెక్టి సైడ్స్ ఇండియా లిమిటెడ్) వారి ఆధ్వర్యంలో టోర్రీ సూపర్ ( ఎస్పీఎఫ్ టెక్నాలజీ) మొక్కజొన్న పంటలో కొత్త గడ్డి మందును రైతుల సమక్షంలో కంపెనీ మందులను విడుదల చేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ట్రాక్టర్ బ్రాండ్ కంపెనీ ఆధ్వర్యంలో టొర్రి సూపర్ మందును మొక్కజొన్న పంటలో వచ్చే అన్ని రకాల గడ్డి జాతులు పిచికారి చేయడం వల్ల చనిపోవడం జరుగుతుందని, మందు కలుపుకునే విధానం కూడా సులభంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ మేనేజర్ నరేష్,డీలర్ సాయినాథ్,కంపెనీ ప్రతినిధులు నర్సింహారెడ్డి, సేల్స్ ట్రైనీలు బాలేశ్వర్ , బాలకిషన్ రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపేట్ లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు...

### భక్తులకు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 6

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో 14వ దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు గోవింద్ శర్మ అర్చకత్వంలో చండీ హెూమం, సామూహిక కుంకుమార్చన, లలిత సహస్రనామాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేశాయిపేట్ లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు



### అష్టదశ శక్తి పీఠాలతో అలరిస్తున్న నవరాత్రి ఉత్సవాలు...

కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 6

బాన్సువాడ మండలంలోని దేశాయిపేట గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లలిత త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ నవరాత్రి 25 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా అష్టదశ శక్తిపీఠాలతో దుర్గామాతలు భక్తులకు దర్శనమిస్తుండడంతో భక్తులు ఆధ్యాత్మికతలో మునిగి తేలుతున్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతోపాటు, ప్రతిరోజు చండీ హెూమం, కుంకుమార్చన, లలిత సహస్రనామాలతో పాటు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా చిన్నారులకు సంస్కృతి సాంప్రదాయాలను నేర్పినట్లు అవుతుందని నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామస్తులు ఐక్యమత్యంతో దేవీ నవరాత్రి ఉత్సవాలను జరపడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామనికి చెందిన రామస్వామి భక్తులకు అన్నదాన దాతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మీ పాత స్పీచ్‌లు.. భాజపా వైఫల్యాలను కప్పిపుచ్చలేవు: మోదీపై ఖర్గే విమర్శలు

దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని ఎప్పుడూ పాత ప్రసంగాలే చేస్తున్నారని.. మళ్లీ మళ్లీ వాటినే పునరావృతం చేసినా దేశ ఆర్థిక వ్యవస్థలో భాజపా ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరన్నారు. మేకిన్ ఇండియా విఫలమైందన్న ఖర్గే.. ప్రజలపై గృహ రుణాల భారం, ధరల పెరుగుదల, తయారీ రంగంలోని సమస్యలను లేవనెత్తారు."మోదీ ఆర్థిక నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థకు శాపంగా మారాయి. మోదీజీ.. మీరు పాత ప్రసంగాలనే పునరావృతం చేయడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థలో భాజపా ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరు. 2013-14 నుంచి నేటి వరకు గృహ సంబంధిత ఖర్చులు 241 శాతం పెరిగాయి.

## ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి...



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 6

బాన్సువాడ పట్టణంలోని ఇస్లాంపుర కాలనీ మజీద్, జమాత్ కమిటీ అధ్యక్షుడు నయీం రజ్వీ ఆధ్వర్యంలో మైనార్టీ యువకులు ఇటీవల ఘజియాబాద్ లో మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నర్సింగ్ నంద్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం పట్టణ సీఐ మండల అశోక్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నయీం రజ్వీ, ఇసాక్, చావుస్, ఖాలెక్, షబ్బీర్, సోయల్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లో ఇంటింటికి బీజేపీ సభ్యత్వ నమోదు...



కబురు న్యూస్,బోధన్ అక్టోబర్06..

బోధన్ పట్టణంలో ఇంటింటికి బీజేపీ సభ్యత్వం కొనసాగుతుంది. ఆదివారం పట్టణంలోని 79,72 పోలింగ్ బూత్ లలో బీజేపీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ బీజేపీ సభ్యత్వం నమోదు చేపట్టారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, బోధన్ పట్టణ కన్వీనర్ గోపి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...





కబురు న్యూస్,బోధన్ అక్టోబర్06..

బోధన్ ప్రైవేట్ స్కూల్స్, కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 5 ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రాకాసిపేట్ లో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో శనివారం రాత్రి నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పట్టణ ఎస్.హెచ్.ఓ.వెంకట నారాయణ, లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు పోలవరపు బసవేశ్వర రావు, లయన్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వేమూరి లక్ష్మీ, ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొడాలి కిషోర్, ట్రస్మా జిల్లా కోశాధికారి దిగంబర్ లు విచ్చేశారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ముస్త్యాల హరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మిద్దెల రాజు, కోశాధికారి కృష్ణమోహన్, గౌరవాధ్యక్షులు వై.శ్రీనివాస్ గారు, సూర్యప్రకాష్ , జయప్రకాష్, సురేష్, మనోజ్, చక్రవర్తి, బలరాం రెడ్డి, సంతోష్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలో వ్యక్తి హత్య...



కబురు న్యూస్,బోధన్ అక్టోబర్06..

బోధన్ పట్టణంలో వ్యక్తి హత్యకు గురైన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపిన వివరాల ప్రకారం బోధన్ పట్టణంలోని కుర్మ గల్లి ప్రాంతానికి చెందిన శంకర్ (45) ఆరు బయట గొర్ల కొట్టంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం జరిగిందని అందిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకుని స్థానికులను అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. మృతుని కూతురు సవిత.. తన తండ్రి మృతి పై అనుమానం ఉందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతుని భార్య చిన్నమ్మ, ఇల్లరికపు అల్లుడు రవి లను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందన్నారు. విచారణలో తామే ఆస్తికోసం శంకర్ గొంతు నులిమి హత్య చేసినట్లుగా నిందితులు ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి సోమవారం కోర్టులో హాజరు పర్చడం జరుగుతుందని సీఐ తెలిపారు.

## అమ్మవారికి వెండి ఆభరణాన్ని అందజేసిన దాతలు



కబురు న్యూస్ బీర్కూర్ అక్టోబర్ 6

బీర్కూర్ మండల కేంద్రంలోని దేవీ నవరాత్రుల సందర్భంగా పోచమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత భవాని కమిటీ ఆధ్వర్యంలో కిరీటాన్ని అందజేశారు. చిత్రం పల్లి హన్మాండ్లు దంపతులు 20 తులాల వెండితో పోచమ్మ దేవతకు వడ్డేనాన్ని బహుకరించారు. భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, అనిల్, కృష్ణ, బాబూలాల్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి నగర్ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రంగోలి పోటీలు....






కబురు న్యూస్,బోధన్ అక్టోబర్06..

బోధన్ పట్టణంలోని సరస్వతి నగర్ లో గల సరస్వతి దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రంగోలి పోటీలు నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని సరస్వతి నగర్ లో గల నల్ల పోచమ్మ మందిరం వద్ద దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపం దగ్గర రంగోలి పోటీలు నిర్వహించారు. పోటీలలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రధానం చేశారు.

## అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చిన సంతోషిమాత

కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 06





బాన్సువాడ పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో ఆదివారం దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు కాశి అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయంలో భక్తులు సామూహిక పంచామృత అభిషేకాలతో పాటు కుంకుమార్చన కార్యక్రమాలు చేశారు. ఆలయ అర్చకుడు శ్యామ్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి చెరువులలో చేప పిల్లల విడుదల

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి..
- 2.27 కోట్ల చేప పిల్లలు వదిలేలా ప్రణాళికలు..
- చెరువుల్లో వదిలే ముందు చేప పిల్లల నాణ్యతను పరిశీలించాలని మత్స్యకార సంఘాలకు హితవు..
- ఎక్కడైనా అవకతవకలు జరిగితే ఫిర్యాదు చేయాలి..

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,అక్టోబర్ 06 :** మత్స్యకార కుటుంబాలకు చేయూతను అందించేందుకు గాను వంద శాతం సబ్సిడీపై జిల్లాలోని ఆయా చెరువులలో ఈ నెల 7వ తేదీ (సోమవారం) నుండి చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం తెలిపారు.జిల్లాలోని 396 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలోని సుమారు 24 వేల మంది మత్స్యకారులకు లబ్ధి చేకూరేలా ప్రస్తుత 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను 2.27 కోట్ల చేప పిల్లలు చెరువులలో వదలడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని



వివరించారు.వీటిలో 35 నుంచి 40 ఎం.ఎం సైజు గల చేప పిల్లలు 135 లక్షలు,80 నుంచి 100 ఎంఎం సైజు గల 91 లక్షల చేప పిల్లలను మత్స్య అభివృద్ధి పథకం కింద విడుదల చేసేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.చెరువులలో చేప పిల్లలు వదిలే సమయంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు వాటి నాణ్యతను సక్రమంగా చూసుకోవాలని,ఆయా చెరువులకు మంజూరు చేయబడిన మేరకు పూర్తి స్థాయిలో చేప పిల్లలు వదులుతున్నారా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.చేప పిల్లల సైజుని స్కేలుపై కొలిచి నిర్ధారించుకోవాలని,చేప పిల్లలు చలాకి గా ఉన్నాయో లేదో గమనించాలని,చేప పిల్లలను వదిలే సమయంలో ఆయా సంఘాల సభ్యులు తప్పనిసరిగా ఉండి అన్ని అంశాలను జాగ్రత్తగా చూసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.చేప పిల్లల సైజులో కానీ వాటి రకాలలో,నిష్పత్తిలో ఏవైనా తేడాలు ఉన్నట్లయితే,వెంటనే జిల్లా మత్స్యశాఖ అధికారులకు లేదా కలెక్టర్ కార్యాలయానికి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన సరస్వతి అమ్మవారు











- ప్రత్యేక పూజలు నిర్వహించిన పరిగె శంభు రెడ్డి దంపతులు

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 6** బాన్సువాడ పట్టణంలోని జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పరిగి శంభూ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు సంతోష్ శర్మ,విజయ్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పాటు, చండీ హెూమం, సామూహిక కుంకుమార్చన, సాయంత్రం లలిత సహస్రనామ కార్యక్రమాలు నిత్యం నిర్వహించడంతో పాటు రాత్రి భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు సంతోష్ శర్మ తెలిపారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేకమైన వంటకాలు చేసి నైవేద్యం సమర్పించారు. పట్టణంలోని అన్విత ఆస్పత్రి డాక్టర్ సంతోష్ రెడ్డి దంపతులు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుల బహిష్కరణకు ప్రోత్సహిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,అక్టోబర్ 06 :** మోస్రా గ్రామానికి చెందిన పలువురు గౌడ కులస్తులు కుల బహిష్కరణ కు ప్రోత్సహిస్తున్నారని,పంజాల మల్లికార్జున గౌడ్, బొజ్జ శేఖర్ గౌడ్, బొజ్జ బాలరాజు గౌడ్,ఏ రాజేశ్వర్ గౌడ్,పంజాల స్వామి గౌడ్, పంజాల మహేష్ గౌడ్ అన్నారు. గౌడ కులస్తుల సంబంధించిన కల్లు దుకాణాలలో తాము ఉండవద్దంటున్నారని ఆదివారం బోధన్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కొందరు మోస్రా గౌడ కులస్తులు వ్యక్తిగతంగా కక్ష గట్టారని గత 50,60 సంవత్సరాలుగా మా తాతలు,తండ్రులు,మేము పుట్టి పెరిగినటువంటి మోస్రా గ్రామానికి చెందిన గౌడ కుల సంఘ సభ్యులలో మొత్తం 76 కుటుంబాలలో నుండే



ట్యాపర్, నాన్ ట్యాపర్ గా విభజించి ప్రతి యేటా కల్లు మామూల నడుపుచున్నామని,గత 2 సంవత్సరాలుగా కుల సంఘంలో కొత్తగా ఏర్పడినటువంటి కుల పెద్దలు కొందరు మునుపెన్నడు లేని విధంగా వారికి వారే నచ్చిన నియమనిబంధనలు పెట్టుకుంటు,మిగితా గౌడ కుటుంబాలలో,గౌడ సంఘంలో వారు తీసుకునే నిర్ణయాల వలన,అందరిని ఇబ్బందులకు గురి చేస్తు,బౌతిక పరమై దాడులకు దిగుతు,మిగిత సభ్యులందరిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.గత సంవత్సరా కాలంగా వారు తీసుకునే నిర్ణయాలపట్ల తప్పని వారించినందుకు 12 కుటుంబ సభ్యుల పైన వ్యక్తిగతంగా కక్ష గట్టారు అని,బ్రతుకు దెరువు కోసం నిజామాబాద్,పరిసర గ్రామమల్లో పనిచేసుకుంటున్నామన్నారు.గ్రామంలో జరిగే గౌడ కుల సంఘంలో జరిగేటువంటి ప్రతి మంచి చెడు వెళ్తున్న మాపై వ్యక్తిగతంగా కక్షతో దుర్భాషలాడుతు,బెదిరింపు చర్యలకు పాల్పడుతు,కేసులు చేయిస్తామని,బెదిరిస్తు,భయభ్రాంతులకు గురి చేస్తు బ్రతుకు దెరువు కోసం ఎక్కడికి వెళ్లకుండా గ్రామంలోనే ఉండి హుకుం జారీ చేస్తూ,కుల బహిష్కరణకు ప్రోత్సాహిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

# ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబరు 06 :** ఆడపిల్లను పుట్టనిద్దాం పెరగనిద్దాం ఎదగనిద్దాం అనే నినాదంతో అంబేద్కర్ కాలనీలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ,చిన్నపిల్లలు మహిళలను ముసలి వాళ్లనీ ఇలా వయసుతో సంబంధం లేకుండా హత్యలు, హత్యాచారాలు దాడులకు పాల్పడుతున్న మృగాలకు కఠినమైన శిక్షలు వేసి మళ్లీ ఆడపిల్లల విషయంలో జోక్యం చేసుకోవాలంటే భయపడే విధంగా శిక్షలు ఉండాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రానున్న కాలంలో మహిళలకు రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వాలు బాధ్యత నిర్వహించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన




కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వనజ,అర్చన,కళావతి,బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు





శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 6** బాన్సువాడ పట్టణంలోని పెద్ద హనుమాన్ ఆలయంలో ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారు శాఖంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళా భక్తులు 56 రకాల స్వీట్లతో అమ్మవారికి పూజించి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు వుడుగుల విజయ, నార్ల సుజాత, సంగీత గంగ,కవిత, ధనలక్ష్మి, పవిత్ర, నార్ల భాగ్య, సుజాత ,సంధ్య, నాగులగామ భారతి భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 6** అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా బీఏ, బీకాం, డిగ్రీ కోర్సుల్లో చేరడానికి ఈనెల 15వ తేదీ వరకు గడువు ఉన్నదని కళాశాల ఆదివారం ప్రిన్సిపల్ వేణుగోపాలస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీలో చేరడానికి అభ్యర్థులు ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్ ఉత్తీర్ణులైన వారు డిగ్రీలో నేరుగా ప్రవేశం కల్పించడం జరుగుతుందని, అభ్యర్థులు తమకు సంబంధించిన ధ్రువపత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ తీసుకున్నవారు రెండవ మరియు మూడవ సంవత్సరానికి రెన్యువల్ చేసుకోవాలని పూర్తి సమాచారం కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఐటిఐ లో దరఖాస్తులకు ఆహ్వానం...

**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్06..** బోధన్ ప్రభుత్వ మైనారిటీ ఐటిఐ కళాశాలలో విద్యను అభ్యసించేందుకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శాంతారామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ల 6వ విడతలో భాగంగా వాక్ ఇన్ అడ్మిషన్స్ నందు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని ఆయన సూచించారు. అక్టోబర్ 5నుండి 9వరకు ధరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుదారులు 14 సంవత్సరాలు వయసు పైబడి 10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకుని కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

# ధ్యానంపై అవగాహన ర్యాలీ నిర్వహించిన పిరమిడ్ ప్రతినిధులు

**కబురు న్యూస్,ఆర్మూర్,అక్టోబర్ 06 :**



ఆర్మూర్ మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఆదివారం ధ్యానాత్మ జ్ఞాన కార్యక్రమంలో భాగంగా గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ శాకాహారాన్ని భుజించి,ఈ జీవిని హింసించరాదని జీవహింస మహా పాపమని నినదిస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీని నిర్వహిస్తూ,ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరి జీవన విధానంలో ధ్యానం ఒక భాగం కావాలని ధ్యానంతోనే మనసుతోపాటు ఆరోగ్యం ప్రశాంతంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పిరమిడ్ ప్రతినిధి మనోహర్,అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి,తిరుమల గంగారం,నల్ల గంగారెడ్డి,దయానంద్, లక్ష్మారెడ్డి,మాల్యాద్రి, చిన్నయ్య, పులిరాజు గౌడ్,శ్రీనివాస్,ప్రేమ్ కుమార్, ధ్యాన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఘన సన్మానం...



**- టి జేఏసీ చైర్మన్ ను సన్మానించిన ఫోరం...**

**కబురు న్యూస్ శంకరపట్నం అక్టోబర్ 6**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మలిదశ ఉద్యమంలో ముందుండి పోరాడిన మండల జేఏసీ నాయకుని శాల్వాలతో సన్మానం చేసి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని కరీంనగర్ పట్టణంలో కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ కనకం కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఉద్యమకారుడు ఓరుగంటి ఆనంద్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, అతిథులుగా హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన నాటి ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకొని ముందుండి నడిపించిన ఉద్యమకారులను, ఉద్యోగ జేఏసీ నాయకులను ఇతర జేఏసీ నాయకులను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మానం చేసి ప్రశంస పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా సంఘం బాధ్యులు, సభ్యులు, వివిధ మండలాలకు చెందిన ఉద్యమకారులు, ఉద్యమ నాయకులు, సన్మాన గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక మండల ఆటో యూనియన్ అధ్యక్షునిగా రెడ్డి రాజుల రవి ఎన్నిక..

**- శుభాకాంక్షలు తెలిపిన ఆటో డ్రైవర్లు..**

**కబురు న్యూస్ ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 6.**



వీణవంక మండల ఆటో యూనియన్ కమిటీని, ఆదివారం తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ మంద రవికుమార్ ఆదేశానుసారం కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం, జేఏసీ హెడ్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు మద్దెల రాజేందర్ సమక్షంలో వీణవంక మండల కమిటీని, జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మండల కమిటీలో అధ్యక్షులుగా రెడ్డి రాజుల రవి, ఉపాధ్యక్షులుగా మంతెనసాగర్, ఎండి కమ్రుద్దీన్, ప్రదాన కార్యదర్శిగా రాపర్తి రవి, సహాయ కార్యదర్శులుగా రాచపల్లి ఆంజనేయులు, ఎలవేణి సమ్మయ్య, కోశాధికారిగా వంగ రమేష్, ప్రచార కార్యదర్శులుగా సల్పాల సమ్మయ్య, సుంక శ్రీనివాస్, అలాగే వీణవంక జేఏసీ మండల కమిటీ సభ్యులుగా దూడం సదానందం, మోటం కుమార్, పూసాల సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పారడైస్ సుచిత్ర మేడ్చల్ వరకు మెట్రో లైన్ కావాలని డిమాండ్.

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ సభ్యులు. ఈటల రాజేందర్.**

**కబురు న్యూస్ దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి.**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం గాంధీ విగ్రహం వద్ద మేడ్చల్ మెట్రో సాధన సమితి వారి ఆధ్వర్యంలో పారడైస్ - సుచిత్ర - మేడ్చల్ వరకు మెట్రో కావాలని నిర్వహించిన మాకు కావాలి మెట్రో - వీ డిమాండ్ మేడ్చల్ మెట్రోఅనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని మెట్రో సాధనలో వారికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపిన బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ మరియు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

ఈ కార్యక్రమం లో డా.ఎస్ మల్లారెడ్డి,మెట్రో సాధన సమితి సభ్యులు సంపత్ రెడ్డి,మహేందర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,మైపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మాణిక్ రెడ్డి,రాజి రెడ్డి,గిరివర్ధన్ రెడ్డి,శేఖర్ యాదవ్,కట్ట కుమార్,పులి బలరాం,పత్తి సతీష్,జె.రాజు,రాజు,చక్రి,అరవింద్,ఎశ్వంత్,సతీష్,వెంకు,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,కృష్ణ,సాయిలు,చిత్తారీ,శివ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్ధికసాయం

**కబురు న్యూస్ దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి.**



124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మొగులమ్మ కాలనీకి చెందిన సాయమ్మ(47) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను అదేశించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

# దేశానికి మూలపురుషులు,ఆది హిందువులు దళితులే

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 6 :** దళితులు అంటే ఆది హిందువులని,ఈ దేశానికి మూలపురుషులుగా హిందూ ధర్మ రక్షకులుగా వ్యవహారిస్తూ రామాయణాన్ని వాల్మీకి,భగవద్గీతకు సమానమైన రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ దేశ ప్రజలందరికి ఆదర్శమఅని అన్నారు.భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఎస్సి మోర్చా అధ్యక్షులు శివప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దళిత మేధావుల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందన్నారు.అలాంటి మహనీయుని చరిత్ర మాసిపోకూడదని అంబేద్కర్ గడిపిన ప్రదేశాలు అన్ని పుణ్యక్షేత్రాలుగా పంచాతిర్దల పేరుతో అంబేద్కర్ పేరును ప్రపంచంలో మరింతగా పేరు తెచ్చే విదంగా ప్రయత్నం చేసిన పార్టీ బిజెపి నరేంద్రమోదీ అని అన్నారు. ఢిల్లీలో ఆ మహనీయుని పేరు మీద 2 ఎకరాలలో 100 కోట్లతో గొప్ప స్మారక భవనాన్ని కూడా నిర్మించడం భారతీయులందం గర్వించదగ్గ విషయమని అన్నారు.ఈ దేశానికి ప్రథమ పౌరునిగా గౌరవించే రాష్ట్రపతి స్థానాన్ని ఒక దళితుడు రాంనాథ్ కోవిద్ కి,ఎస్టి మహిళకు ఇచ్చి గౌరవించిన పార్టీ బిజెపి అన్నారు.కానీ నేటి సమాజంలో దళితులను కేవలం ఒక ఓటు బ్యాంకుగా చూస్తూ,ఆట వస్తువులుగా ఆడుకొని వదిలేస్తున్న రాజకీయ పార్టీలను మనం చూస్తున్నామన్నారు.ఈ దేశం సుభిక్షంగా,సురక్షితంగా ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని మనకు ప్రసాదిస్తే ఆ రాజ్యాంగం గౌరవం లేకుండా పార్లమెంట్ పైన దాడి చేసినోనికి వత్తాసు పలుకుతూ రాజ్యాంగాన్ని అవహేళన చేసే విదంగా,అంబేద్కర్ ని అపహాస్యం చేసే విదంగా కొన్ని విద్రోహ శక్తులు మనలో ఒకరిగా ఉంటు,ఈ దేశం తిండి తింటూ మన తల్లి భారతదేశన్ని విచ్చిన్నం చేయాలనే కుట్రలు చాలానే జరుగుతున్నాయన్నారు.బీఆర్ఎస్ పార్టీ దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి దళిత బంధు,డబుల్ బెడ్ రూమ్ అని 10 ఏళ్ళు దళితులను అన్యాయం చేసారన్నారు. కాంగ్రెస్ పార్టీకి దళితులు అంటే ముందు నుండి చిన్న చూపే అన్నారు ఆనాడు అంబేద్కర్ ని ఓడగొట్టిందే కాంగ్రెస్ అన్నారు.మొన్న జరిగిన ఎన్నికల్లో 6 గ్యారెంటీలు,ఐదు డిక్లరేషన్లు,420 హామీలతో తెలంగాణాలో అధికారంలోకి రావడం జరిగిందని చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరు మీద దళితులను పచ్చి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు.అంబేద్కర్ అభయ హస్తం పేరు మీద దళితులకు 12 లక్షలు ఏమైనాయని ప్రశ్నించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జాగా ఉంటే 6 లక్షల ఊసే లేదన్నారు ఇండ్లు లేని దళితన్నలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ తో పాటు మరో మూడు కార్పొరేషన్ ఏర్పాటు అని సంవత్సరానికి 700 కోట్లు అని యావత్ దళిత సమాజాన్ని మోసం చేసిందన్నారు.మేధావులు అందరు దేశఐక్యతలో,అభివృద్ధిలో,మన హిందూ ధర్మ రక్షకులుగా నిలపడాలని జాతిని చైతన్యం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు ఎడ్ల బాలకృష్ణ,సాయినాథ్,కిరణ్,సాయినాథ్,బట్టు రాఘవేంద్ర, మేధావులు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా బతుకమ్మ పండుగలకు డిజె ను అనుమతించాలి

**- పీసీసీ అధ్యక్షుడి సూచనలతో సిపిని కలిసిన మానాల మోహన్ రెడ్డి..**



**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,అక్టోబర్ 06 :** దసరా,బతుకమ్మ పండుగలకు డిజె సౌండ్ సిస్టంను అనుమతించాలని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆదివారం పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ ను కలిసి వినతి పత్రం అందించారు.జిల్లా డీజే అసోసియేషన్ సభ్యులు,హెూటల్ యజనులు,వ్యాపారస్తులు కలిసి దసరా,బతుకమ్మ పండుగ రోజున పోలీసులు డీజేకు అనుమతి ఇవ్వడం లేదని,వ్యాపారస్తులకు 10 గంటలకే దుకాణాలు బంద్ చేయడంతో కష్టంగా ఉందని కావున ఈ సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని మహేష్ కుమార్ గౌడ్ ని కోరగా,వెంటనే మహేష్ కుమార్ గౌడ్ సిపికి ఫోన్ చేసి వారి సమస్యను విన్నవించారు.ఆదివారం డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి సిపి కల్మేశ్వర్ ని కలిసి బతుకమ్మ, దసరా పండుగ రోజున ప్రజల సంతోషం మేరకు,డిజే యాజమానుల జీవన ఆధారం డీజే లు నడపడం కావున వారి అవసరం కొరకు తక్కువ సౌండ్ తో పండుగలకు డీజేకు అనుమతి ఇవ్వాలని కోరారు.అదేవిధంగా దసరా,బతుకమ్మ పండుగలు అయిపోయే వరకు వ్యాపారస్తులకు సమయం పెంచాలని కోరారు.వీటిపైన సిపి సానుకూలంగా స్పందించారని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. సీపి కలిసిన వారిలో మానాల మోహన్ రెడ్డితో పాటు కార్పొరేటర్ ఖుద్దూస్,నిజామాబాద్ జిల్లా డీజీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఘనంగా ఆర్టీసీ డిపోలో బతుకమ్మ వేడుకలు



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్06**

బాన్సువాడ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఆదివారం బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఆర్టీసీ మహిళా ఉద్యోగులు బతుకమ్మను పేర్చి ఆడి పాడారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సరిత దేవి మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ అని, మహిళలకు ఎంతో ప్రత్యేకతమైన బతుకమ్మ పండుగను మహిళ ఉద్యోగులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు సవిత, ఇందిరా, రమాదేవి ,రాచు భాయ్,విజయ, భాగ్యవతి, సునీత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులకే నివేషణ స్థలాలు దక్కాలి...

**కరీంనగర్ జర్నలిస్టుల నివేషణ స్థలాల్లో జరిగిన అక్రమాలపై గొంతు విప్పింది మేమే ...**

**ఆ సంఘం నేతలది ధృతరాష్ట్ర కౌగిలి ...**

**డబ్ల్యూజేఐ రాష్ట్ర నాయకుడు తాడూరు కరుణాకర్...**

**కబురు న్యూస్ శంకర పట్నం అక్టోబర్ 6**

అర్హులైన జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు రావాలన్నది తమ లక్ష్యమని, అందుకోసం ఎలాంటి పోరాటాల కైనా సిద్ధమని ,వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర నాయకుడు తాడూరు కరుణాకర్ అన్నారు.ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులోని డబ్ల్యూజేఐ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నివేశన స్థలాల విషయంలో అన్యాయం జరిగిన కరీంనగర్ పట్టణ జర్నలిస్టులకుతమ సంఘం అండగా ఉంటుందన్నారు. వారు చేపట్టే న్యాయపరమైన పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల ముందు కరీంనగర్ పట్టణ జర్నలిస్టులకు నివేషణ స్థలాల కేటాయింపులోజరిగిన అన్యాయం, అక్రమాల విషయంలో తొలుత గళం విప్పింది తానే అన్న విషయాన్ని గుర్తు చేశారు.రాష్ట్రంలోని యావత్ జర్నలిస్టులకు తామే ప్రతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటున్న ఒక సంఘం నేతలు కరీంనగర్ జర్నలిస్టులకు నివేశన స్థలాల కేటాయింపు విషయంలో అన్యాయం జరిగినా కనీసం ప్రశ్నించలేకపోయారని ఆరోపించారు. కళ్ళ ముందు జరిగిన అవినీతి కనిపిస్తున్నా,ధృతరాష్ట్ర' పాత్ర పోషించిన వారి నైజం బయట పడిందని, అందుకే సదరు సంఘం నేతలను ఎవరు విశ్వసించడం లేదన్నారు. సభ్యులను తమ స్వప్రయోజనాలకు వాడుకోవడం,తద్వారా తమ పబ్బం గడుపుకోవడం ఆ సంఘం నేతలకు పరిపాటిగా మారిందన్నారు. సభ్యుల ప్రయోజనాల కోసం కొట్లాడే, వారి శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే బాధ్యత డబ్ల్యూజేఐ తీసుకుంటుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జర్నలిస్టులు డబ్ల్యూజేఐలో చేరడం ద్వారా తమ కోసం పనిచేసే నాయకత్వానికి చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. హుజురాబాద్ జర్నలిస్టుల నివేషణ స్థలాలకు విద్యుత్ కనెక్షన్ల విషయంలో తమ పోరాటం తప్పక ఉంటుందన్నారు. డీజేయు నుండి,సభ్యత్వ నమోదులో భాగంగా డెమొక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు ఆడెపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆ సంఘానికి రాజీనామా చేసి డబ్ల్యూజేఐ సభ్యత్వం తీసుకున్నారు. తొలి రోజే సుమారు 50 మంది జర్నలిస్టులు తమ సంఘంలో సభ్యత్వం తీసుకోవడం డబ్ల్యూజేఐ నాయకత్వం పట్ల వారికి ఉన్న నమ్మకానికి నిదర్శనమని కరుణాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, వివిధ మండలాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ప్రాంగణాన్ని స్వంత ఖర్చులతో చదును చేయించిన యువ నేత.. మద్దుల ప్రశాంత్ పటేల్..



**కబురు న్యూస్ ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 6.**

వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు బతుకమ్మ ప్రాంగణాన్ని, లస్మక్కపల్లి యువనేత, కాంగ్రెస్ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆదివారం గ్రామ పెద్దల సలహాలు,సూచనలతో బతుకమ్మ వేదికను సిద్ధం చేశారు. తన సొంత ఖర్చుతో బ్లేడ్ ట్రాక్టర్ తో ప్రశాంత్ పటేల్.. మైదానాన్ని లెవల్ చేయించారు. బతుకమ్మ ఆడుకునే మహిళలకు ఇబ్బంది కలగకుండా గడ్డిని, చెత్త చెదారాన్ని తొలగించారు. అనంతరం మద్దుల ప్రశాంత్ పటేల్ మాట్లాడుతూ... ప్రకృతిని, పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సంస్కృతి అని, ఎంగిలిపూల బతుకమ్మ మొదలు సద్దుల బతుకమ్మ వరకు మహిళలు ఎంతో ఇష్టంగా పూల సింగిడి 'బతుకమ్మ' ఆడుకోవడం జరుగుతుందన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ లో రజత పతకం సాధించిన ఘన్ముక్ల వాసి కాయిత లక్ష్మి ప్రియ..



**- శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామస్తులు...**

**కబురు న్యూస్ ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 6.**

పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్ ) రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలో వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామానికి చెందిన కాయిత లక్ష్మీ ప్రియ రజత పతకం కైవసం చేసుకుంది. నారాయణపేట జిల్లా ధన్వాడలో ఈనెల 3 నుండి 5వ తేదీ వరకు ఈ రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి.ఘన్ముక్ల గ్రామానికి చెందిన కాయిత రాజేందర్, సరితల కూతురు లక్ష్మీ ప్రియ సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల రెజ్లింగ్ అకాడమీ లో శిక్షణ పొందుతోంది. 17 సంవత్సరాల లోపు బాలికల 53 కేజీల విభాగంలో విశేష నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ రజత పతకం గెలుచుకుంది. గత యేడాది హనుమకొండ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 15 రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో సైతం రజత పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా లక్ష్మీప్రియను పాఠశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మి, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంఏ హాఫీజ్ ఖాన్, మహ్మద్ కరీం , కోచ్ ప్రియాంకలు అభినందించారు.

# మధు కుటుంబానికి తీరని లోటు...

**కబురు న్యూస్ శంకరపట్నం అక్టోబర్ 6**



తెలంగాణ రజక సంఘం జిల్లా నాయకులు కాల్వ మధు సతీమణి సుమలత అకాల మరణం చెందడంతో ఆ కుటుంబానికి తీరని లోటు జరిగిందని శంకరపట్నం మండలం రజక సంఘం నియోజకవర్గ ఇన్చార్జి నాంపల్లి శంకరయ్య, అధ్యక్షులు తాడిచెర్ల తిరుపతి ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఆదివారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, తిమ్మాపూర్ మండలం మొగిలి పలెం గ్రామానికి చెందిన కాల్వ మధు సతీమణి సుమలత అకాల మరణం చెందిందని ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి శంకరపట్నం మండల రజక సంఘం అండగా ఉంటుందని ఆ కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. శంకరపట్నం మండలం రజక సంఘం సభ్యుల సేవా భాగంగా మధు కుటుంబానికి ఆర్థిక అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల నాయకులు రాస మల్ల తిరుపతి, కల్లేపల్లి క్రాంతి కుమార్, కల్లేపల్లి కిరణ్, రాజు, మేడిచెల్మల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కబురు న్యూస్ ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 6**



జమ్మికుంట పట్టణంలోని మయూరి ఫంక్షన్ హాల్ లో చాణిక్య డిగ్రీ కళాశాల 2006- 2009 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అట్టాసంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు. ఇంగ్లీష్ మాస్టర్ రాపర్తి రమేష్ ఇటీవల మృతి చెందగా వారి చిత్ర పటానికి పూల మాలవేసి నివాలర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గురువులు పాల్గొన్నారు.

# బేతిగల్ లో ఊర చెరువు కట్టపై అక్రమంగా చెట్ల తొలగింపు.. ట్రాక్టర్ లో కలప తరలింపు..

**- ఆందోళన వ్యక్తపరుస్తున్న గ్రామస్తులు...**

**కబురు న్యూస్ ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 6.**








వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ప్రకృతి విధ్వంసం సృష్టించారు. ఒకవైపు ఎంతో ప్రతిష్టాత్మకంగా పర్యావరణ సమతుల్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వనమహోత్సవ కార్యక్రమంలో గ్రామ గ్రామాన నర్సరీ ఏర్పాటు చేసి, బృహత్తరమైన చెట్ల పెంపకాన్ని చేపడుతుంటే, బేతిగల్ గ్రామంలో మాత్రం గ్రామపంచాయతీ అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ, పై అధికారులకు తెలియకుండా, మూకుమ్మడిగా ఊర చెరువు కట్ట పైనున్న చెట్లను తొలగించి, సొమ్ము చేసుకుంటున్నారు .గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం గుట్టు చప్పుడు కాకుండా చెట్లను తొలగించి, ట్రాక్టర్ సహాయంతో ఒక లోడును తరలించగా, ఆదివారం కూడా ట్రాక్టర్లో అక్రమంగా లోడ్ చేయగా, గ్రామస్తులు విషయాన్నీ , జిల్లా నీటిపారుదల శాఖ డి ఈ ఈ రవీందర్ కి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అయన ఇరిగేషన్ సంబంధించిన ముగ్గురు లష్కర్ లను పంపించగా అప్పటికే కింద కలపను అన్లోడ్ చేసి పరారయ్యారు . అయితే కారోబార్ దగ్గర ఉండి కలపను నరికి వేయించడంపై సర్వత్ర విమర్శలు నెలకొన్నాయి. ఈ తతంగమంతా స్పెషల్ ఆఫిసర్ తెలువకుండా చేయడంపై స్పెషల్ అఫిసర్ కరణ్ కుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కలప నరికివేతకు భారీ మొత్తం లో చేతులు మారినట్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే మండలంలోని గ్రామాలలో చెరువు కట్టలపై ఉన్న చెట్లను నిబంధనలకు విరుద్ధంగా, ఎవరైనా వ్యక్తులు తొలగించినట్లయితే, వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోబడతాయని, డి ఈ ఈ హెచ్చరించారు. సోమవారం బేతిగల్ లో క్షేత్ర స్థాయి లో విచారణ జరిపూతమని తెలిపారు.

# నర్సాపూర్ ఎల్లంకి డిగ్రీ కళాశాలలో తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ పండుగ సంబరాలు5

**- వేడుకను కన్నుల పండుగగా సంబరాలు నిర్వహించుకున్న విద్యార్థులు**
**- భారత సంస్కృతి సాంప్రదాయ పండుగలను ప్రతి ఏడు విద్యార్థులతో కలిసి నిర్వహించుకొని సంతోషాన్ని పంచుకుంటాం**
**- డా. నల్లగండ్ల అశోక్ కుమార్ పటేల్ ప్రిన్సిపల్ ఇంటర్ డిగ్రీ కళాశాల నర్సాపూర్**

**కబురు న్యూస్ దినపత్రిక మెదక్ /సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**






మెదక్ జిల్లా నర్సాపూర్ ఎల్లంకి డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపల్ డా. నలగండ్ల అశోక్ కుమార్ పటేల్ తన డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగలో అత్యంతప్రతిష్టాత్మకమైనటువంటి ఆడపిల్లల పండగ బతుకమ్మ పండగ మహిళలకు విద్యార్థినిలకు అత్యంత ఆనందాన్ని పంచే తెలుగింటి సాంప్రదాయ పండుగ బతుకమ్మ పండుగను ప్రతిష్టాత్మకంగా గునుగు పువ్వు తంగేడు పువ్వు మకరందాన్ని పంచే సువాసనను వెదజల్లే చామంతి మల్లె పువ్వులు బంతి పలురకాల తీరక్క పువ్వులతో విద్యార్థులు బతుకమ్మను పేర్చి కళాశాల యందు ప్రత్యేక ఏర్పాట్ల మధ్య కొత్త వస్త్రాలు ధరించి కళాశాల యందు పేర్చిన బతుకమ్మలన్నీ ఒక్క దగ్గర చేర్చి బతుకమ్మ పాటలతో చిందులు వేసి సంతోషంతో విద్యార్థులు అందరూ సమిష్టిగా ఆనంద పరవశం అయిపోయారు, విద్యార్థుల కళ్ళల్లో సంతోషం చూడడం కోసం మన సాంప్రదాయ పండుగ అయినటువంటి బతుకమ్మ పండుగను ఎల్లంకి డిగ్రీ కళాశాల యందు ఏర్పాటు చేసి విద్యార్థులను, సాంప్రదాయ తెలుగు సంస్కృతి కన్నుల పండుగ పండుగలను ప్రోత్సహిస్తూ విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నల్లగండ్ల అశోక్ కుమార్ పటేల్, మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భారతీయ సంస్కృతిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే పండుగలను విద్యార్థులతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకుని ఆనందంతో సంతోషాలతో విద్యార్థులు అధ్యాపకులు సంతోషాన్ని వెదజల్లుతూ సంతోషాలను పంచుకుంటూ అధ్యాపక బృందం కూడా విద్యార్థులతో కలిసి కోలాటం చిందులు వేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగ బతుకమ్మ పండగ సందర్భంగా ఎల్లంకి డిగ్రీ కళాశాల తరపున విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# విద్యా విధానంలో మార్పు తోనే యువతకు ఉపాధి

**- బి ఎన్ రావు ఫౌండేషన్ అధ్యక్షుడు, డాక్టర్ బి.యన్ రావు**
**- ప్రస్తుత విద్యా విధానం - నిరుద్యోగ సమస్య అనే అంశంపై చర్చా గోష్టి..**
**- దేశవ్యాప్తంగా ఒకే విద్యా విధానం తీసుకురావాలి**
**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి నిధులు కేటాయించాలి**
**- వృత్తి శిక్షణ కేంద్రాలతో నైపుణ్యత పెంచాలి**
**- ధనార్జనే కాకుండా సేవా దృక్పథంతో పనిచేయాలి**




**కబురు న్యూస్ ప్రతినిధి కరీంనగర్ టౌన్, అక్టోబర్ 6**




ప్రస్తుత విద్యా విధానం మార్పుతోనే యువతకు ఉపాధి లభిస్తుందని బి.ఎన్.రావు ఫౌండేషన్ అధ్యక్షుడు, డాక్టర్ బి.యన్ రావు అన్నారు. ప్రస్తుత విద్యా విధానం- నిరుద్యోగ సమస్య అనే అంశంపై ఫిలిం భవన్ లో ఆదివారం నిర్వహించిన చర్చ గోష్టిలో పలువురు వక్తలు మాట్లాడారు. మనదేశంలో ప్రస్తుత విద్యా విధానం కేవలం పాస్ మార్కుల మీదనే కేంద్రీకృతమై ఉందని వివరించారు. నాణ్యమైన విద్యను పొందాలంటే సాంప్రదాయ విద్యకు స్వస్తి పలకాలని వివరించారు. సమకాలీన కాలంలో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేలా విద్యా విధానాన్ని రూపొందించాలని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించాలంటే తొలుత పాఠశాలల్లో, కాలేజీల్లో, యూనివర్సిటీల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యమివ్వాలి. సరైన టీచింగ్ స్టాఫును అందుబాటులో ఉంచాలని సూచించారు. కాలేజీల్లో, యూనివర్సిటీల్లో ఒకరి వద్ద పని నేర్చుకునే విధానాన్ని (అప్రెంటిష్ షిప్) శిక్షణ విధానాన్ని, లేబరేటరీ పరిశోధన అనుభవాలు, ప్రణాళికలు రచించుకునే విధానాన్ని ప్రవేశపెట్టాలని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య లభించకపోవటంతో దేశంలోని లక్షలాది మంది యువత విదేశాలకు వెళ్లి చదువుతున్నారని, దాంతో మన దేశ సంపద బయటి దేశాలకు వలస వెళుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా విధానం పైన పర్యవేక్షణ పద్ధతిని ఏర్పాటు చేసే అవసరం ఎంతైన ఉందని వివరించారు.

# ప్రజా ఆస్తులు పరిరక్షణ

**- దేవాలయాల నిర్మాణం ద్వారానే హిందూ సమాజం పునరుద్ధరణ సాధ్యం -**
**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి.**

**కబురు న్యూస్ దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి.**



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీల నేతలకు ప్రజాధనం దోపిడీ,ప్రభుత్వ పార్కుల కబ్జా వంటి వాటిపై ఉన్న శ్రద్ధ మెజారిటీ ప్రజలు నిత్యం అనుసరించే హిందూ దేవాలయాలు వాటి పరిరక్షణ పై లేకపోవడం గర్హనీయం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ మాజీ ఎంపిపి అన్నారు... ఫీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ సాయి ప్రియ కాలనీలో పార్కు స్థలాన్ని కబ్జా నుండి కాపాడి చేపట్టిన రామాలయ స్లాబ్ నిర్మాణం పనులను వై.యస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సొంత నిధులతో చేయించడం జరిగింది...పార్కు స్థలం కబ్జానుండి కాపాడిన కాలనీ వాసులు బిజెపి నాయకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అద్యక్షుడు పవన్ రెడ్డి, ఓబిసి రాష్ట్ర నాయకుడు బస్వరాజు గౌడ్ జైపాల్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,గీతరం, స్నేహ మెట్టు మహేందర్, బాలరాజు గౌడ్, మల్ల రెడ్డి,శేషగిరి రావు,ప్రభాకర్ రెడ్డి, ,కాలనీ అద్యేక్షులు కొండల్ రెడ్డి,రంజిత్, రాజశేఖర్ రెడ్డి,సాగర్ చారి,జగదీష్,మధు,శివ,రాజేందర్ రెడ్డి,మోహన్ యాదవ్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు

# బార్డర్ చెక్ పోస్టులో నిరంతరం నిఘా

**- అక్రమ రవాణాకు సహకరిస్తే అధికారులపైన చర్యలు**
**- గంజాయి, పీడీఎస్, ఇసుక రవాణా వినియోగం, పెకటా లేకుండా చేయాలి.**
**మీడియా సమావేశంలో మల్టి జోన్-2 ఐజీపీ సత్యనారాయణ వెల్లడి**
**- సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్, మఠంపల్లి బాడర్ చెక్ పోస్టు తనిఖీ**

**హుజూర్ నగర్ కబురు న్యూస్ అక్టోబర్ 06**

తెలంగాణలోని చెక్ పోస్ట్ లను పరిశీలించి బలోపేతం చేయడం జరుగుతుందని, పూర్తి స్థాయిలో అంతరాష్ట్ర సరిహద్దు వెంట అక్రమ రవాణాను నిరోధించడానికి నల్గొండ, సూర్యాపేట జిల్లా ఎస్పీ లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తారని మల్టి జోన్-2 ఐజీపీ సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ ను నల్గొండ జిల్లా,సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డ్స్ నిర్వహణను, విధులు తీరును పరిశీలించి కేసుల దర్యాప్తు, ఫిర్యాదుల పరిశీలనలో సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ఆంధ్రా, తెలంగాణ చెక్ పోస్ట్ లను పరిశీలించి బలోపేతం చేయడం జరుగుతుంది అని, పూర్తి స్థాయిలో అంతరాష్ట్ర సరిహద్దు వెంట అక్రమ రవాణాను నిరోధించడానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ పటిష్టంగా పని చేస్తున్నాం అన్నారు. సరిహద్దుల వెంట ధాన్యం అక్రమ రవాణా, గంజాయి రాష్ట్రం లోకి రావొద్దని, ఎక్కడ కూడా జూదం, ఇసుక అక్రమ రవాణా చేయొద్దన్నారు. నల్గొండ, సూర్యాపేట జిల్లా పరిధిలో పీడీఎస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేయొద్దని, తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. దీనికోసం పోలీసులు పటిష్టంగా పని చేస్తారన్నారు. మల్టీజోన్-2 పరిధిలో 22 ప్రాంతాలలో చెక్ పోస్టు ఏర్పాటు చేశామని వెల్లడించారు. తెలంగాణ ఇతర పక్క రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న నారాయణపేట, జోగులాంబ గద్వాల, కర్ణాటక, రాయచూరు బార్డర్లు చెక్పోస్ట్ లు నిర్వహిస్తున్నాం, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుగా ఉన్న తెలంగాణా కోదాడ,మట్టపల్లి, మేళ్లచేరువు సాగర్ ఇతర ప్రాంతాలో గేట్ వే గా ఉన్న. నల్గొండ,



**సూర్యాపేట జిల్లా పోలీస్**

సూర్యపేట జిల్లాలలో కూడా అంతరాష్ట్ర చెక్ పోస్ట్ లు ఉన్నాయన్నారు. సూర్యాపేట జిల్లాలో 7 పటిష్టమైన సరిహద్దు చెక్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా అనుక్షణం తనిఖీలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఏఓబి నుండి వస్తున్న గంజాయిపై స్పెషల్ నిఘా ఉన్నదన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తామని, ఇతర ప్రాంతాల నుండి ఈ గేట్వే ద్వారా వస్తున్న గంజాయిని ప్రతిష్టంగా నిర్మూలిస్తున్నమని వెల్లడించారు. అక్రమ రవాణా పై సూర్యాపేట, నల్గొండ జిల్లాల ఎస్పీలు చర్యలు తీసుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్ర పోలీసులు, తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో తీసుకున్న చర్యల వల్ల చాలావరకు గంజాయి సరఫరా వినియోగం తగ్గిందన్నారు. సూర్యాపేట నల్గొండ జిల్లాలలో రైస్ మిల్లులు ఎక్కువగా ఉన్న కారణంగా, పిడిఎస్ రైస్ అక్రమ వ్యాపారం జరుగుతున్న సమాచారం ఉందన్నారు. ఇతర ప్రాంతాలకు పిడిఎఫ్ రైస్ అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. నదులు, వాగుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తోవడం వల్ల పర్యావరణంకి భంగం కలుగుతుందని, ఇలాంటి అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కూడా కేసులు నమోదు చేస్తున్నామన్నారు. పిడిఎస్ రైస్, గంజాయి, ఇసుక అక్రమ రవాణా చేస్తే వారిపై, పేకాట, మట్కా లాంటి జూదం నిర్వహించే వారిపై పక్కా నిఘా ఉంచి వాటిని అణిచివేయాలని పోలీసు అధికారులను ఐజీ ఆదేశించారు. అక్రమ వ్యాపారాలకు ఎవరైనా పోలీసులు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తే అలాంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై నిగా ఉంచి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అణచివేయాలని ఆదేశించారు. పోలీసు లకు ప్రజలు సహకరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ లో భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశం అనంతరం కోదాడ రాం పురం బాడర్ చెక్ పోస్టులను తిరిగి వరిశీలించారు. వెంట జిల్లా అదనపు ఎస్పీ మేక నాగేశ్వరావు,డీఎస్పీ రవి,శ్రీధర్ రెడ్డి సీఐలు, ఎస్ ఐ లు తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛందంగా కల్వార్ట్ మరమ్మత్తు చేయించిన గ్రామ నాయకులు



**కబురు న్యూస్ నారాయణపేట జిల్లా అక్టోబర్ 06,**

సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే నూతన కలవాటు నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు మంజూరు

గత 20రోజుల క్రిందట పడిన బారి వర్షాలకు దామరగిద్ద మండలం మల్ రెడ్డి పల్లి గ్రామం నుండి మద్దూర్ వెళ్లే రహదారి లో కల్వర్ట్ క్రిందకు కుంగి పోయింది.దానివల్ల రోడ్డు మొత్తం డామేజే కావడం వల్ల ఆదివారం మల్ రెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా మట్టి కొట్టి బుల్డోజర్ ద్వారా మరమ్మత్తు చేశారు.ఈ విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి దృష్టికి తీసుకుపోగా నూతన కల్వర్టు నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు మంజూరు చేశారని గ్రామ కాంగ్రెస్ నాయకులు శివకుమార్ తెలిపారు. నూతన అలవాటు నిర్మాణం కోసం సమస్యను తెలిపిన వెంటనే 5 లక్షల రూపాయలు మందులు చేసినందుకు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెరుమాళ్ళు సాయిలు,బాలరాజ్,అశోక్,లాలప్ప పాల్గొన్నారు.

## ఉమ్రాయాత్ర కు వెళ్లుతున్న బాబర్ ఖాన్ ..



**కబురు న్యూస్ షాద్ నగర్.అక్టోబర్/6/**

బాబర్ ఖాన్ కుశంషాబాద్ విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన కాంగ్రెసు నేతలురంగారెడ్డి జిల్లా/ షాద్ నగర్ నుండి మక్కా (ఉమ్రా) యాత్రక వెళు తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబర్ అలీ ఖాన్ కు శంషాబాద్ విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన కాంగ్రెస్ నాయకులు అగ్గనూర్ బస్వం, మహమ్మద్ ఇబ్రహీం, రఘు నాయక్,ఖదీర్, కబీర్,జంగయ్య తదితరులు ఉన్నారు

## డాక్టర్లపై భౌతిక దాడులు జరగడం దురదృష్టకరం - ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి

**టిఎక్స్ హాస్పిటల్,లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ రవీందర్ లాకవాత్ ను సన్మానించిన ఎమ్మెల్యే**

**కబురు న్యూస్ నారాయణపేట జిల్లా అక్టోబర్ 06,**



సమాజ సేవలో డాక్టర్ల ఎంతో కీలక పాత్ర పోషిస్తు ప్రజల ఆరోగ్యం కాపాడుతున్నారని,అలాంటి డాక్టర్లపై కొందరు భౌతిక దాడులకు పాల్పడం దురదృష్టకరమని నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్స్ లో టిఎక్స్ హాస్పిటల్ హైదరాబాద్,లయన్స్ క్లబ్ అఫ్ నారాయణపేట వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పిడియాట్రిక్ కార్డియాక్ స్క్రీనింగ్ శిబిరం,మెగా హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని,డాక్టర్లు సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తున్నరన్నారు.నేను కూడా ఒక డాక్టర్ నే నని డాక్టర్లు అందరు సేవ భావంతోనే పనిచేస్తారన్నారు.ఎమ్మెల్యే గా ప్రజలకు సేవ చేయడమే కాకుండా డాక్టర్ గా లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమాల్లో పాల్గొనటం జరిగిందన్నారు.ప్రజలు ఇలాంటి వైద్య శిభిరాలను సద్వినియోగం చేసు కోవాలన్నారు.వరుసగా ఉచిత వైద్యశిభిరాలను ఏర్పాటు చేస్తున్న లయన్స్ క్లబ్,టి.ఎక్స్ హాస్పిటల్ వారిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.అనంతరం వైద్య శిభిరంలో ఉచితంగా వైద్య సేవలు అందించిన డాక్టర్లు రవీందర్ లకావత్, ఇతరులను శాలువాతో సన్మానించి,మెమంటోను అందచేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ భట్టడ్,అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి,భీమయ్య గౌడ్,లయన్స్ సభ్యులు ఆత్మరాం,భీంచందర్ గౌడ్, రవికుమార్ గౌడ్,మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ బండి. వేణుగోపాల్,సరాఫ్ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం,నాయకులు మనోహర్ గౌడ్,గందే చంద్రకాంత్,సతీష్ గౌడ్,కార్తీక్,జొన్నల్ శుభాష్,బస్సాపురం వెంకటయ్య,యూత్ నాయకులు కుర్వ మనోజ్,అభిలాష్,రామ్ గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్,ఇంటర్ అడ్మిషన్ దరఖాస్తు తేదీ అక్టోబర్ 31 వరకు పొడిగింపు



**కబురు న్యూస్ నారాయణపేట జిల్లా అక్టోబర్ 06,**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ 2024-25 విద్యా సంవత్సరం సంబంధించి అడ్మిషన్లు అక్టోబరు 31 వరకు పొడిగించిందని దామరగిద్ద హై స్కూల్, ఓపెన్ స్కూల్ సెంటర్ కోఆర్డినేటర్ అశోక్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ శంభు లింగం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఓపెన్ టెన్త్,ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కొరకు ఇంటర్మీడియట్ తెలుగు మీడియం,ఇంగ్లీష్ మీడియం లోను కలదు అన్నారు.వన్ సెట్టింగ్ పాస్ పదవ తరగతి అడ్మిషన్ కై టిసి రికార్డు సీటు,ఆధార్ కార్డు కులం సర్టిఫికెట్ ఫోటోలు,ఇంటర్మీడియట్ అడ్మిషన్ కొరకు పదవ తరగతి ప్రవిజినల్ మెమో,కులం సర్టిఫికెట్,ఆధార్ కార్డు మూడు ఫోటోలు అవసరమన్నారు.పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9490322492 ను సంప్రదించగలరని తెలిపారు.

## సంగెం లో ఘనంగా మైసమ్మ తల్లి విగ్రహావిష్కరణ.

**గ్రామం సుభిక్షంగా ఉండాలని మొక్కలు తీర్చుకున్న.**
**రంగారెడ్డి జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ తాంద్ర విశాల**



**కబురు న్యూస్ అక్టోబర్/ 6 /షాద్ నగర్**

కేశంపేట మండలం సంగెం గ్రామంలో కట్టమైసమ్మ తల్లి విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ దేవతలు ఊరికి మూల స్తంభాలుగా ఉంటాయని, దుష్టశక్తుల నుంచి ప్రజలను కాపాడతాయని వివరించారు. తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, పూర్వీకులు గ్రామ దేవతలను ప్రతిష్టించి, బోనాల వంటి పూజా విధానాలను కొనసాగించి, దేవతలను శాంతింపజేస్తూ ప్రజలను రక్షించుకునే విధానాన్ని పాటిస్తున్నారని అన్నారు. ఈ సాంప్రదాయం పూర్వకాలం నుంచి మన పెద్దలు పాటించినదని, ప్రస్తుతం కూడా మనం ఆచరించాలని, కొందరు గ్రామాల్లో విగ్రహాలు లేకపోతే, ప్రజలు కలిసి వాటిని ప్రతిష్టించడం జరుగుతోందని తెలిపారు.

# కుంటుపడిన పాల్వంచ అభివృద్ధి

**కార్పొరేషన్ పేరుతో నాటకాలు ఆపండి పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించండి**
**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



**కబురు న్యూస్ పాల్వంచ:అక్టోబర్ 6**

కొత్తగూడెం పాల్వంచను జంట నగరాలుగా చేస్తామంటున్నారు.కానీ,ఎవరి కోసం జంట నగరాలుగా చేస్తారు.మీ మాటలు ఎలా ఉన్నాయంటే అమ్మకు గాజులు కొని ఇవ్వనివాడు పిన్నమ్మకు పట్టుచీర కొనిస్తా అన్నట్టు ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు.ఆదివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాల్వంచ లో మున్సిపల్ ఎన్నికలు జరపకుండా.కార్పొరేషన్ చేస్తామనడం హాస్యాస్పదం.చిత్తశుద్ది ఉంటే పాల్వంచ మున్సిపాలిటీ కి యుద్ధప్రాతిపదికన ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోండి.ప్రతీ నాయకుడు ఎన్నికల్లో పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహిస్తామని హామీ,వాగ్దానం చేయడం తీరా గెలిచాక ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చక పోవడం పరిపాటిగా మారిపోయిందని విమర్శించారు.గ్రేట్ 2 మున్సిపాలిటీగా ఏర్పడి ఇన్ని సంవత్సరాలు అవుతున్నా,కోట్ల రూపాయల ఆదాయం సమకూరుస్తున్నా కానీ ప్రజల ఆరోగ్యాలకు ప్రధానంగా కావలసిన డంపింగ్ యార్డ్ కోసం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.డంపింగ్ యార్డ్ కు వెళ్లే వాహనాలను స్థానికులు నిలిపివేయడం జరిగిన ఘటనలు కూడా ఉన్నాయని ఎన్ని అడ్డంకులు వచ్చినా చెత్తను తరలిస్తున్నారు.కానీ వాళ్లకు జీతాలు అందడం లేదన్నారు.కొత్తగూడెం,ఇల్లందు,మణుగూరు లో స్వచ్ఛభారత్ డ్రైవర్లు,హెల్పర్లకు జీతాలు ఇస్తున్నారు కానీ పేదల పక్షాన పోరాడుతామనే నాయకులు పాల్వంచలో మాత్రం జీతాలు ఇప్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు.లక్షల రూపాయల నిధులను వెచ్చించి రోడ్లను వేస్తున్నారు కానీ డ్రైనేజ్ మరుస్తున్నారని ఆరోపించారు.

ఈ మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు,పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు గుగులోత్ వెంకటేష్,టంగు శ్రీను,బత్తుల వాసు,పసుపులేటి రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి

**స్పాన్సర్ గా బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్ రెడ్డి**

**కబురు న్యూస్ నారాయణపేట జిల్లా అక్టోబర్ 06,**



ధన్వాడ ప్రీమియర్ లీగ్ -2 సీజన్ ను స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ధన్వాడ మండల కేంద్రంలో ప్రారంభించారు.ఈ ప్రీమియర్ లీగ్ను బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్ రెడ్డి స్పాన్సర్ చేస్తున్నారు.ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి,లీగ్ స్పాన్సర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో వ్యవహరించి లీగ్ ను దిగ్విజయం చేయయాలని కోరారు.క్రీడలు యువకులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు.తమ ఆహ్వానం మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యేకి,బీజేపీ నాయకులకు ప్రవీణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,రాంచంద్రయ్య,ఉదయభాను, గోవేర్దన్,మాకం సూరి,మల్లయ్య, శ్రీనివాసులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరహరి,ఎమ్మెల్యే పి ఏ మాధవరెడ్డి,ఆర్మీ జవాన్ ప్రకాష్,రఘు,ఆర్గనైజర్స్ చక్రి,రవి, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ముంబయిలో 'వార్ 2' సన్నాహాలు

కబురు సినిమా అక్టోబర్ 6..

'దేవర' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు కథానాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడీ ఉత్సాహంలోనే 'వార్ 2' కోసం రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతున్నారు. ఆయన.. హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ సినిమా కోసం తారక్‌పై ఇప్పటికే ఓ షెడ్యూల్‌ను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడాయన మళ్లీ ఈ చిత్ర సెట్లోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ నెల రెండో వారం నుంచి ఈ చిత్ర కొత్త షెడ్యూల్ చిత్రీకరణ మొదలు కానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా, మూడో వారం నుంచి తారక్ రంగంలోకి దిగనున్నట్లు బాలీవుడ్ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. దీనికోసం ముంబయిలోనే ఓ సెట్‌ను సిద్ధం చేస్తున్నారని.. అందులోనే ఎన్టీఆర్ - హృతిక్‌లపై ఓ పాట తెరకెక్కిస్తారని ప్రచారం సాగుతోంది. నవంబరు నుంచి మళ్లీ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే ఏడాది తెరపైకి రానుంది.



## 'దేవర 2' ఎప్పుడంటే..

'దేవర: పార్ట్ 1'కు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో రెండో భాగంపై అంచనాలు రెట్టింపవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఎన్టీఆర్ 'దేవర: పార్ట్ 2' ఎప్పుడు మొదలవుతుందన్న అంశంపై స్పందించారు. "దేవర 1' చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లోని కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. "దేవర' తొలి భాగం విజయం సాధించడంతో మాపై బాధ్యత పెరిగింది. ఈ చిత్రం కంటే సీక్వెల్ ఇంకా బాగుంటుంది. అందుకే దీన్ని ప్రేక్షకులకు మరింత నచ్చేలా తీర్చిదిద్దేందుకు కొంత సమయం తీసుకోవాలనుకుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. ఈ చిత్రం కోసం కొరటాల శివ ఎంతో కష్టపడ్డారు. అందుకే తనని ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఆయన మళ్లీ హాలీడే నుంచి తిరిగొచ్చాక రెండో భాగం పనులు ప్రారంభిస్తాం" అన్నారు

# ఓజి నుంచి క్రేజీ అప్డేట్:

## నాలుగు రోజుల్లో షూటింగ్ ప్యాకప్..

కబురు సినిమా అక్టోబర్ 6..

టాలీవుడ్ ప్రముఖ హీరో మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలుగులో ఓజి అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ చిత్రంలో పవన్ కి జోడీగా ప్రియాంక మోహన్ నటిస్తుండగా అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శ్రియ రెడ్డి, ఇమ్రాన్ హష్మి(బాలీవుడ్) తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు.ఈ చిత్రాన్ని జపాన్ మార్షల్ ఆర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ సుజిత్ డైరెక్ట్ చేస్తున్నాడు. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం షూటింగ్ మొదలై ఇప్పటికే 2 ఏళ్లు కావస్తోంది. అయితే ప్రస్తుతం పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో చిత్ర యూనిట్ పవన్ కి సంబందించిన షెడ్యూల్ త్వరగతిన పూర్తీ చేశారు. కానీ ఇప్పటివరకూ ఓజి చిత్రానికి సంబంధించి ఎలాంటి అప్డేట్ ఇవ్వకపోవడంతో ఫ్యాన్స్ నిరాశ చెందుతున్నారు.అయితే ఇటీవలే తెలుగు ప్రముఖ డైరెక్టర్ కరుణ కుమార్ మరియు టాలీవుడ్ ప్రముఖ హీరో వరుణ్ తేజ్ మట్కా టీజర్ లాంచ్ ఈవెంట్ లో ఓజి సినిమా గురించి మాట్లాడుతూ కీలక అప్డేట్ ఇచ్చారు. ఇందులో భాగంగా మరో 4 రోజుల్లో ఓజి సినిమా షూటింగ్ పూర్తవబోతోందని, అలాగే ఫ్యాన్స్ ఊహించిన దానికంటే ఎక్కువ ఎంటర్టైనమెంట్‌ఉంటుందని చెప్పారు.ఇక వరుణ్ తేజ్ మాట్లాడుతూ కళ్యాణ్ బాబాయ్ తో పాటూ తాను కూడా ఓజి కథ విన్నానని కచ్చితంగా వేరే లెవెల్ లో ఉండబోతుందని చెప్పుకొచ్చాడు. దీంతో పవన్ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు.ఈ విషయం ఇలా ఉండగా కరుణకుమార్ దర్శకత్వం వహించిన మట్కా చిత్రంలో వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్నాడు. కాగా ఈ చిత్రంలో వరుణ్ కి జంటగా బ్యూటిఫుల్ హీరోయిన్ మీనాక్షి చౌదరి నటిస్తోంది. ఇక నవీన్ చంద్ర, నోరా ఫతేహి(బాలీవుడ్), మిమి గోపి, కిషోర్, రవిశంకర్ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు.ఈ చిత్రానికి స్తుండగా ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించాడు. ఇటీవలే ఈ చిత్ర టీజర్ విడుదల కాగా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రం నవంబర్ 14న థియేటర్లలో విడుదల కాబోతోంది



# కంగన త్రిపాత్రాభినయం?



'తను వెడ్స్ మను'.. బాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని చిత్రమిది. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో కంగనా రనౌత్, ఆర్.మాధవన్ జంటగా కనిపించి తను, మను పాత్రల్లో చేసిన సందడి ప్రేక్షకులను మెప్పించింది. ఆనంద్ ఎల్ రాయ్ తెరకెక్కించిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'తను వెడ్స్ మను రిటర్న్స్' మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవలే ఈ సిరీస్‌లో 'తను వెడ్స్ మను 3'ను తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు దర్శకుడు. తాజాగా దీని గురించి ఓ ఆసక్తికర విషయం బయటికొచ్చింది. ఈ రాబోయే చిత్రంలో కంగన త్రిపాత్రాభినయం చేయబోతున్నట్లు సమాచారం. "కంగన తొలిసారి తన కెరీర్‌లో మూడు భిన్నమైన పాత్రల్లో కనిపించడానికి చాలా ఉత్సాహంగా ఉంది. ప్రస్తుతం దర్శకుడు స్క్రిప్ట్‌ను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ మూడో భాగాన్ని మరింత వినోదాత్మకంగా తీర్చిదిద్దుతున్నారు. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# స్వశక్తిని నమ్ముకున్న 'గులాబి'



కబురు సినిమా అక్టోబర్ 6..

'జాలీ ఎల్ఎల్‌బీ 3'తో బాలీవుడ్‌లో నవ్వులు పూయించేందుకు సిద్ధమైంది కథానాయిక హ్యూమా ఖురేషీ. తాజాగా ఈమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'గులాబి'. మహిళలు స్వతంత్రంగా, స్వశక్తితో జీవించాలనే కథాంశంతో విపుల్ మెహతా తెరకెక్కించిన చిత్రమిది. మహిళలు తమ భవిష్యత్తును తామే నిర్దేశించుకుంటామని నిరూపించే ఓ మహిళా ఆటో డ్రైవర్ పాత్రలో కనిపించనుంది హ్యూమా. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిన చిత్రమిది. విశాల్ రానా, జ్యోతి దేశ్ పాండే సంయుక్తంగా నిర్మించారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ఫొటోను పంచుకుంది చిత్రబృందం. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'బయాన్'తో బిజీగా ఉంది హ్యూమా.

# రిలీజ్‌కు సిద్ధమైన నిఖిల్ కొత్త సినిమా..ఆశ్చర్యంలో ఫ్యాన్స్

కబురు సినిమా అక్టోబర్ 6..

హీరో నిఖిల్ హీరోగా సుధీర్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'.రుక్మిణీ వసంత్, దివ్యాంశ హీరోయిన్స్‌గా కనిపించనున్నారు. దీపావళి కానుకగా ఈచిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం తాజాగా పోస్టర్ షేర్ చేసింది. షూట్ గురించి ఎలాంటి అప్‌డేట్ ఇవ్వకుండా డైరెక్ట్‌గా రిలీజ్ డేట్‌ను ప్రకటించడంపై సినీ ప్రియులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రం ఎప్పుడు అనౌన్స్ చేశారు? ఎప్పుడు షూట్ చేశారు? అంటూ వరుస ట్వీట్స్ పెడుతున్నారు. ఎస్వీసీసీ పతాకంపై ఇది నిర్మితమైంది. దాదాపు రెండేళ్ల క్రితమే ఈ సినిమా షూట్ జరిగిందని పలువురు పేర్కొంటున్నారు.'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు నటుడు నిఖిల్. ప్రస్తుతం ఆయన 'స్వయంభూ' కోసం వర్క్ చేస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్త, నభా నటేశ్ కథానాయికలుగా కనిపించనున్నారు. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. 'కార్తికేయ 3' కూడా ఉంటుందని.. భారీ స్థాయిలో దానిని తెరకెక్కిస్తామని ఇటీవల ఆయన చెప్పారు.



Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com